RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



8లో..

## గచ్చిబౌలిలో హైడ్రా కూల్చివేతలు



8లో..

## దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :50 | మంగళవారం 18 నవంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



2లో..

# విషాద యాత్ర

# ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 45 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

- ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా
- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం



2లో..

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# ఉరిశిక్ష

- అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
- ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



## తెలంగాణవ్యాప్తంగా చలితీవ్రత

చలిగాలులకు తోడు పొగమంచు

హైదరాబాద్,మనసాక్షి: తెలంగాణవ్యాప్తంగా చలితీవ్రత పెరిగింది. ఎముకలు కొరికే చలికి జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తున్నది. దానికి తోడు చలిగాలులు వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల రెండురోజులు తెలంగాణలో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ చలిగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శీతలగాలులు వీచే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణశాఖ తెలిపింది.



2లో..

ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు

## తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు



2లో..

సింగరేణి ఉద్యోగుల కోసం

## పోరాటం

- డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
- డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి
- ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి

## తొలుత 'పంచాయతీ పోరు'

- మార్చిలోగా ఎన్నికలు నిర్వహించకపోతే..
- రూ.3 వేల కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయే ప్రమాదం
- పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం
- కోర్టుల తీర్పులు వచ్చాకే మిగతా స్థానిక సంస్థల ఎన్నికలు
- 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్
- 9న తెలంగాణ దార్శనిక పత్రం విడుదల
- అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం
- క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్:,మనసాక్షి: పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి.. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. పంచాయతీలకు వచ్చే ఏడాది మార్చి ఆఖరులోగా ఎన్నికలు నిర్వహించకపోతే.. 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్లు నిలిచిపోయే ప్రమాదమున్నందువల్ల... ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలతో కలిసి పొంగులేటి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపితే అక్కడే ఆగిపోయింది. ఆర్డినెన్స్ తీసుకువస్తే హైకోర్టు స్టే విధించింది. సుప్రీంకోర్టుకు వెళ్తే... అక్కడ డిస్మిస్ అయింది. చిత్తశుద్ధితో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రయత్నం చేసినా కేంద్రం సహకారం లేదు. కోర్టుల్లోనూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం వచ్చింది. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోతే.. నిబంధనల ప్రకారం 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులు వచ్చే మార్చితో మురిగిపోయే పరిస్థితి ఉంది. దీంతోపాటు గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబరులోనే పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసేందుకు కసరత్తు ప్రారంభించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను క్యాబినెట్ ఆదేశించింది ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే.. 50% మించకుండా రిజర్వేషన్ల జాబితాను మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. గ్రామపంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని మంత్రివర్గం తీర్మానించింది. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి... క్యాబినెట్ ఆమోదం పొందాలని సూచించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో తీర్పులు కొలిక్కి వచ్చిన తర్వాతే... ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నిర్ణయించాం. రాష్ట్రానికి రావాల్సిన రూ.3 వేల కోట్లు వదులుకోవడం ఇష్టం లేక పంచాయతీ ఎన్నికలు మాత్రమే పెట్టాలని తీర్మానించాం.

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

- స్పీకర్ తీరును తప్పుపట్టిన సుప్రీం
- నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం



2లో..

## బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా

- జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు
- కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ ఈటెల రాజేందర్



2లో..



8లో..

## మిర్యాలగూడసమగ్రాభివృద్ధి మంత్రులు సుడిగాలి పర్యటన..

రూ.171 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..!

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చింతపల్లి,నవంబర్ 17,మన సాక్షి:**



మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు చిన్న చెరువులలో, అదేవిధంగా గడియ గౌరారం గ్రామంలోని చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేసే 1,80,000 చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చేపల విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కనుకు వెంకటనారాయణ, డైరెక్టర్లు వెలుగు రవి, ఎఫ్డిఓ మారయ్య, తాసిల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీవో సుజాత, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ , మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగరేకులు నాగభూషణం, , రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంఎ సిరాజ్ ఖాన్, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్,వి.రవి నాయక్, అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లినర్సిరెడ్డి, ముచ్చర్ల యాదగిరి,మాస భాస్కర్, జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, కాసారం శ్రీనివాస్,ఎలిమినేటి నరసింహ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మొక్తాల శేఖర్ ముదిరాజ్, సొసైటీ కార్యదర్శి మేకల నరసింహ, ఉపాధ్యక్షులు కొప్పెర సైదులు, సంఘం నాయకులు కాటమోని శ్రీశైలం, మేకల దేవేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యక్రమంలో సోమవారం బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమం మదనపల్లి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ నాగవేణి, విశిష్ట అధితులుగా ఎస్సై రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, ఏపీవో మాధవి, ఎంఈవో2 ఆంజనేయులు, హెచ్ ఎం చిట్టి బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాలికల చదువు ప్రతీ ఇంటికి వెలుగు ఇస్తాయని,బాల్య వివాహాలు జరగకుండా ప్రతీ ఒక్కరూ చర్యలు తీసుకోవాలని అన్నారు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లు, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించాలని తెలియ జేశారు. అదేవిధంగా తల్లులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి రోజు కాలేజి, స్కూల్ నుండి వచ్చినప్పుడు వారి వద్ద నుండి యున్న మొబైల్ ఫోన్ ని చెక్ చేయాలని ఎవరి ఎవరికి ఫోన్ కాల్స్,చాటింగ్ చేశారని చూడాలని, ఈరోజు కాలేజి, పాఠశాల లల్లో ఏ ఏ క్లాస్ జరిగాయని, మీక్లాస్ టీచర్ లు ఏ ఏ పాఠాలు చెప్పారని మీ బిడ్డలను అడగాలన్నారు.మీ పిల్లలకు చెప్పాలి,మీరు ప్రతి రోజు మీ పిల్లలు చదివే స్కూల్ లో ని ఉపాధ్యాయులను ప్రతి రోజు మాపిల్లలు పాఠశాల కు వస్తున్నారా అడగాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఫోన్ బానిస ( అడిట్ )అయ్యారని ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ ఎక్కువ టైమ్ కేటాయిస్తున్నారని వాటి వల్ల మనుషులు దూ రాలు అవుతున్నారన్నారు. ఫోన్ రాకముందు ఎవ్వరైనా బంధువులు, స్నేహితులు వస్తే గంటల గంటలు మాట్లాడేవాళ్ళం మరి ఇప్పుడు ఫోన్ వచ్చినప్పటి నుంచి హయ్, బై అంటున్నామన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఒక చిన్న గ్రామం ఉన్నది ఆఊరి పెద్దలు కట్టు బాట్లు ప్రకారం ఆగ్రామంలో సాయంత్రం 7గంటలకు ఫోన్ ఆఫ్ చేసి 10 గంటలకు ఆన్ చేస్తారన్నారు.ఎక్కువగా ఫోన్ కి బానిసలు కాకండి జీవితాలను నాసినం చేసుకోకండన్నారు. ఈ ఫోన్ వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయ్యాయన్నారు. మహిళల రిజర్వేషన్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ మారుతి ప్రసాద్ కు డాక్టరేట్

**మదనపల్లి,నవంబర్ 17,మన సాక్షి:**



మదనపల్లె సమీపంలోని అంగళ్లు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిషన్స్), కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. మారుతి ప్రసాద్ కు తమిళనాడు రాష్ట్రములోని చెన్నైలోని సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) వారు డాక్టర్ పట్టాను అందజేసినట్లు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వీసీ యువరాజ్ తెలిపారు. సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) లోని కంప్యూటర్ సైన్స్ ,ఇంజనీరింగ్ విభాగము నుండి పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ బి. భారతి పర్యవేక్షణలో "యాన్ ఇంటెలిజెంట్ మల్టీమోడల్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎమర్జింగ్ అప్లికేషన్స్ యూజింగ్ ఐఓటి అనే అంశం పై చేసిన పరిశోధన కు గాను డాక్టర్ పట్టా ను అందజేసినట్లు ఆయన అన్నారు. వి.మారుతీ ప్రసాద్ ను యూనివర్సిటీ ఫౌండర్ ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ యెన్.ద్వార కానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 17,14 పోటీలకు ఎంపిక

**రామసముద్రం,నవంబర్ 27,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఉమ్మడి చిత్తూరు జిల్లా చిత్తూరు పట్టణం లోని పి వి కే ఎన్ డిగ్రీ కాలేజి క్రీడా ప్రాంగణం లో రాష్ట్రస్థాయి అండర్ 17, 14 బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో అరికెల జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న యల్లారెడ్డి అండర్ 14 కు 9వ తరగతి చదువుతున్న దీపిక పాల్గొని,ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు సెలెక్ట్ అవ్వడం జరిగింది.పి డి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు పట్టణం లో గ్రౌండ్ లో జరిగిన అండర్ 17, 14సాఫ్ట్ బాల్ పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికయ్యారని వీరులో ఒకరు వెస్ట్ గోదావరి జిల్లా లో అండర్ 17 పాల్గొంటారని అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలు వై ఎస్ ఆర్ కడప జిల్లా పులివెందుల లో అండర్ 17రాష్ట్ర స్థాయిపోటీలు నవంబర్ 20-11-25 నుండి 22వరకు అండర్ 14వై ఎస్ ఆర్ కడప జిల్లాలో 22-11-25నుండి 24వరకు నిర్వహిస్తారన్నారు .ఈ సందర్భంగా అరికెల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటాచలపతి రాజు వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కేతేపల్లి,నవంబర్ 17,మన సాక్షి:**



కేతేపల్లి మండలంలోని కొర్లపాడు గ్రామంలో జాతీయ రహదారి 65 పైన సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడని కేతేపల్లి ఎస్సై యు సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొర్లపాడు గ్రామానికి చెందిన అనుముల నరేష్ (37 ) కొర్లపహాడ్ గ్రామంలో రోడ్డు దాటుచుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న కార్ డ్రైవరు అజాగ్రత్తగా, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి రోడ్డు దాటుతున్న నరేష్ కు ఢీకొట్టగా, కుడి చేయి, కుడికాలు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయని, గ్రామస్తులు వెంటనే క్షతగాత్రుడు ని అంబులెన్స్ లో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుతుండగా మృతి చెందినాడు అని తెలిపారు. మృతుని భార్య ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకరికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు గలరని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# త్రికుటాలయంలో నందికి పంచామృతాలతో అభిషేకం



**సూర్యాపేట రూరల్,నవంబర్ 17, మన సాక్షి:**

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా తెలంగాణ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డా. వాణి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా త్రికుటాలయంలో నందికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ముందుగా నామేశ్వర, ఎరకేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చారిత్రక సంపదను కాపాడుకోల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆమెను దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి సన్మానించారు.ఆమె వెంట డిటివో లు జయ ప్రకాష్ రెడ్డి, లావణ్య ఎంవిఐలు కొండయ్య, ఆదిత్య, ఎఎంవిఐలు, సిబ్బంది ఉన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ..!

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పలుపంచాయతీలు ఆర్ నడింపల్లె, చెంబకూరు, కాప్పల్లె, ఎలకపల్లె,నారిగాని పల్లెపంచాయతి గ్రామాలలో సోమవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసీపీ మండల పార్టీఅధ్యక్షులు కేశవరెడ్డి, సి హెచ్ రామచంద్రా రెడ్డి,గెవన్న సర్పంచ్ లు తిప్పరాజు, జీకే చంద్ర చరణ్, నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్, స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ అనీషా రెడ్డి వి ఎస్ ఎన్ రెడ్డి,ఎక్స్ ఆర్మీ మల్లిఖార్జున రెడ్డి, కొత్త పల్లె మహేష్ చిప్పిలి చలపతి, ఫయాజ్ ఖాన్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,వైస్ ఎంపిపి రమణారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీకొండూరు కృష్ణారెడ్డి, ఎంపిటీసీ గంగాధర్ నాయుడు సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు, డాక్టర్ సి హెచ్ ప్రకాష్, జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీ దర్శన్ గౌడ్,వైసీపీ మండల బిసి పార్టీ అధ్యక్షులు రెడ్డివీరే గౌడ్, మండల వైసీపీ పార్టీ రాధారెడ్డి, తిమ్మారెడ్డి, ఎంపీటీసీ విశ్వనాథ్ రెడ్డి వాలిరెడ్డి, రాజన్న, విజయారెడ్డి, జింకల శ్రీనివాసులు, ఆర్ బి కే కృష్ణ మూర్తి,ఎల్ ఐ సి శ్రీనివాస్, సి పి ఐ నాగప్ప చిన్నవాలేప్ప, రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,సి హెచ్ రమేష్ జబి, మంజునాథ్, నాగప్ప, ఉపసర్పంచ్ పాలు డైరీ విజయ్,విజయారెడ్డి, షాంశీర్,ఎంపీటీసీ రెడ్డి శేఖర్, చంద్ర,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ

**చింతపల్లి,నవంబర్ 17,మన సాక్షి:**



ఈ నెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం అలాగే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గోడ పత్రిక మరియు కరపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు.. అందులో భాగంగా సోమవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కనుకు వెంకట్ నారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోగుతాళ శేఖర్ లు, గోడపత్రికను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తో పాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పడి 11 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముదిరాజులు ఉన్న ప్రతి గ్రామంలో జెండా ఎగురవేసి సంఘం అభివృద్ధి కోసం అందరం ఐక్యంగా ఉండి ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు శ్రీను, లక్ష్మి, వీరయ్య లతోపాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కాటమోని శ్రీశైలం, మేకల దేవేందర్, మేకల నరసింహ, కొప్పెర సైదులు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత



**కంగ్టి, నవంబర్ 17, మన సాక్షి :**

పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ నిధి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కంగ్టి మండల తుర్కవడగాం గ్రామానికి చెందిన వినోద్ కి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.10,500 చెక్కును మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజప్ప , బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గోపూజ,అయ్యప్ప మాలదారులకు అన్నదానం

**నడిగూడెం,నవంబర్ 17,మన సాక్షి:**



కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని నడిగూడెంలోని షిరిడి సాయిబాబా మందిరంలో గోపూజ నిర్వహించారు. భక్తులందరూ ప్రత్యేక పూజలు చేసి గోమాత చుట్టూ ప్రదక్షిణలు చేశారు కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎంవీ రమణారావు మహేష్ అప్పారావు దివ్య ల శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ బాలాజీ నాయక్ విజయ రామారావు మందిర పూజారి రాజశేఖర్ శర్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నడిగూడెం బృందావనపురం గ్రామాల పరిధిలోని అయ్యప్ప మాలదారులకు సోమవారం సాయి అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మన సాక్షి ఎఫెక్ట్..అధికారుల స్పందన..!




**కంగ్టి, నవంబర్ 17, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల జమ్మి ( బీ ) గ్రామంలో " రిపేర్ కు నోచుకోని హ్యాండ్ పంప్ " అనే కథనం సోమవారం మన సాక్షి దినపత్రికలో ప్రచురించడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోషి స్పందించి చెడిపోయిన హ్యాండ్ పంప్ ను మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... చేతి పంపు ఈరోజు మరమ్మతులు చేయించానని చెప్పారు. త్రీ ఫేజ్ బోరు మోటర్ ఎక్కడుందో తెలియదు, సింగిల్ ఫేజ్ బోరు మోటార్ కూడా త్వరలో మరమ్మతులు చేపడతానని చెప్పారు. మిషన్ భగీరథ నీరు రానప్పుడు మాత్రమే ఇబ్బంది అవుతుందని అన్నారు. గ్రామంలో నీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,నవంబర్ 17,మన సాక్షి:**



ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని వారం రోజుల్లో ప్రజావాణి పిర్యాదుల స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తనని తెలిపారు.కోర్ట్ కేసులు ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే తదుపరి వాయిదా నాటికి కౌంటర్ ఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం అవసరం ఉంటే తెలియజేయాలనీ అలాగే ప్రభుత్వ కార్యాలయాల కి చెందిన భూముల వివరాలు రికార్డ్ లలో అప్డేట్ చేయాలని అన్నారు.

జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించాలని అలాగే పురోగతి పై నివేదికలు వెబ్ లింక్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు.నషా ముక్తా భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో మాదక ద్రవ్యాలను అరికట్టుటకై ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని విద్యాసంస్థలలో అలాగే గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేపించాలని అధికారులను ఆదేశించారు.

**బాల్య వివాహాలు రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ:** మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ తెలంగాణ 30 రోజులు (1నవంబర్-2025 నుంచి 1 డిసెంబర్ -2025) ప్రత్యేక ప్రచారం సదస్సు లో భాగంగా బాల్య వివాహల నిర్మూలన అవగాహన కార్యక్రమం కి చెందిన పోస్టర్ అలాగే టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ల ను కలెక్టర్ ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 24 దరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకి 4,జిల్లా ఇరిగేషన్ అధికారికి 2,సోషల్ వెల్ఫేర్ అధికారికి 2,మిగిలిన 10 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 42 దరఖాస్తు లు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ,ఆర్డీఓ వేణు మాదవ్,మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,డి పి ఓ యాదగిరి,డి ఈ ఓ ఆశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మైనర్ బాలిక అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఎస్సై వివరాల మేరకు రామసముద్రం మండలం జక్కనవారిపల్లె గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక (17) నవంబర్ 15వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో ఇంటి నుండి కనిపించకుండా పోయింది.గత రెండు రోజులుగా బాలిక ఆచూకీ తెలీయ కపోవడంతో బాలిక తల్లి సోమవారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

**గుర్రంపోడు,నవంబర్ 17,మన సాక్షి:**



గుర్రంపోడు మండలం చేపూరు, తెరాటి గూడెం గ్రామాలలో ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.,ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన 48 నుండి 72 గంటలలోపు రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ అవుతాయని, చెల్లింపులలో జాప్యం ఉండదని స్పష్టం చేశారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అవసరమైన వారికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసు, ఏవో మాధవరెడ్డి, సెంటర్ నిర్వాహకులు పల్లెబోయిన నాగయ్య వలిశెట్టి వెంకటయ్య, కత్తి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి మల్లయ్య, గుంజె శేఖర్, కిలారి రామలింగయ్య, నడ్డి శంకర్, కొమ్ము రామలింగయ్య,వలిశెట్టి హరి, పగడాల నాగేష్, జానపాటి చంద్రయ్య, కట్టెబోయిన నాగరాజు, కొట్టె అనిల్ ,కట్టిపోయిన శ్రీను ,నిరసనమెట్ల హరి, కట్టెపోయిన సత్తయ్య ,మల్లెబోయిన సోమేష్ ,కన్నబోయిన సైదయ్య, కన్నెబోయిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శివాలాయాల్లో వైభవంగా చివరి కార్తీక నోములు

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**

రామసముద్రం మండల పరిధిలోని పలు గ్రామలలో వెలిసియున్న శివాలయాల్లో చివరి కార్తీక సోమవారం పండుగను వైభవంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా వేకువ జామునుండి కార్తీక సోమవారం నోముల సంబరాలు మొదలయ్యాయి. ఉదయమే తలస్నానం చేసి, కొత్త వస్త్రాలు ధరించి, పిల్లలు టపాసులు కాలుస్తూ ఆనందోత్సహాలతో కార్తీక సోమవారం నోములు పండుగ జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బజారు వీధులోవెలిసిన శ్రీ వాళీశ్వర స్వామి ఆలయం, దిగువపేటనందు గల శ్రీ చంద్రశేఖరస్వామి ఆలయం, వాళీశ్వర స్వామి చెంబకూరు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, మూగవాడి పుండరీశ్వర ఆలయం, బలసముద్రంలో వాళీశ్వర స్వామి దేవాలయాల్లో చివరి కార్తీకసోమవారాల నోములు ఆలయ అర్చకులు బాలస్వామి, తిన్నిలిస్వామి,లోకనాధం దీక్షితులు, అనిల్ స్వామి శివపార్వతులను పుష్పలతో అలంకరణచేసి అభిషేకాలు, కుంకుమా ర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యంకల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు.పలు శివాలాయాల్లో అర్చకులు బాలస్వామి, తిన్నిలి స్వామి లోకనాథ్ దీక్షితులు కేదారీశ్వర వ్రతం కథ క్లుప్తంగా భక్తులకు వివరించారు.కథ విన్న భక్తులు పరవశించారు. శివ పార్వతిదేవి దర్శనం కల్పించి వీరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సాగు న్యాయా యాత్ర

**తుంగతుర్తి,నవంబర్ 17,మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఐకెపి సెంటర్ లో రైతులతో అవగాహన సదస్సు మహిళా సంఘాలతో ధాన్యం కొనుగోలు ఎలా చేయాలి ? రైతులకు ధాన్యం ఆరబోసి గాలిమరతో పట్టి శుభ్రం చేసిన దాన్యం మ్యాచరు వచ్చినంక కాంటాలు వేసుకొని అగ్రికల్చర్ అధికారుల ద్వారా నాచురల్ వచ్చిన దాన్యం రాశులను కాంటాలు వేయించి మండల ఏటీఎం అధికారుల ద్వారా సీసీ ల ద్వారా పలు రైస్ మిల్లులకు పంపి వారు డబ్బులను వారి అకౌంట్లో 24 గంటల లోపు వేయించాలి దీనికి అధికారులు ఎప్పటికప్పుడు రైతు సదస్సుల ద్వారా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాలు సొసైటీ రైతు సొసైటీల ద్వారా ఆగ్రోస్ రైతు సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం చేయాలని వారు సూచించారు. అదేవిధంగా తుంగతుర్తి మండల పరిధిలోని వెంబడి ఆవాస ప్రాంతంలో రైతుల పొలాలలో ధాన్యం ఏం పంటలు వేశారు అనే పర్యవేక్షణలో రైతులతో ఆ పంటను గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు మంచి విత్తనాలు మీరు ఎన్నుకున్నప్పుడే దిగుబడి బాగా వస్తుందని ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు భూమిలో నాలుగైదు రకాల బలమైన మట్టిని వాడినప్పుడే పంట బాగా మీ చేతికి వస్తుందని ఎలాంటి అధైర్య పడకుండా పెట్టుబడులు పెట్టి పంటలు మంచిగా పండించుకున్నప్పుడే మీకు లాభాలు వస్తాయని భూమి సునీల్ సారథ్యంలో రైతులకు అవగాహన ద్వారా తెలిపారు తదుపరి తుంగతుర్తి మండలంలోని తాసిల్దార్ కేంద్రా నికి వెళ్లి తాసిల్దార్ దయానందం ఆర్ఐలు తాసిల్దార్ సిబ్బందితో పలు గ్రామాల రైతులతో వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి ఎప్పటికప్పుడు రైతు చట్టాల ద్వారా భూభారతి చట్టం 66 2025 అంశాలను రూల్స్ గురించి తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల రైతు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర స్వామి లయంలో కార్తీక లక్ష దీపోత్సవం



**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగువపేటలో ని శ్రీపార్వతి సమేత చంద్ర శేఖర స్వామిఆలయంలో సోమవారం కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా లక్ష్మ కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు.ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో స్వామిని అలంకరణ చేసి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు బాలాస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.చంద్రశేఖర స్వామి ఆలయంలో కీర్తి శేషులు పుష్ప జ్ఞాపకార్థం రెడ్డిశేఖర్ కుమార్తె శాన్వి రెడ్డి వారి సౌజన్యం తో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్ బాబు పోలీస్ బందో బస్త్ నిర్వహించారు.

## శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాముల

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**



రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామ అయ్యప్ప మాలధరించిన స్వాములు శబరిమలైకు సోమవారం బయలుదేరారు. 41రోజులు మండల దీక్ష చేసి స్వామి దర్శనం కోసం బయలుదేరారు. వీరికి గురుస్వామి నరసింహ స్వామి అయ్యప్ప స్వాములకు నియమ నిష్టలతో ఇరుముడి కట్టి సుమారు 10మంది వరకు స్వామి దర్శనం కోసం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి నరసింహులు, శివశంకర్ నాయుడు, మల్లి,సుబ్రహ్మణ్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

**అడవిదేవులపల్లి నవంబర్ 17,మన సాక్షి:**



మండలంలో ఎస్కే లతీఫ్ సైదులు అధ్యక్షతన మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక రంగాల కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పనిచేసే హమాలీ వర్కర్లకు వెల్ఫేర్ బోర్డు అమలు అయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అదే విధంగా వెల్ఫేర్ బోర్డు నుంచి భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన పెండింగ్ క్లెయిమ్స్ కు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆ కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 12 గంటల పని విధానాన్ని కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అడవిదేవులపల్లి సిఐటియు మండల కన్వీనర్ గా శివనేని రాంబాబు ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. వారితో పాటు 16 మంది కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి,జిల్లా సిఐటియు నాయకులు దయానంద్, జటంగి సైదులు,అంజయ్య, నాగేశ్వరరావు, కళావతి,భాగ్యమ్మ, శోభ, హనుమంతు,శివ,రవి తదితరులు పాల్గొన్నారు.

## మారేమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,నవంబర్ 17,మన సాక్షి:**



రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ పెద్దకురప్పల్లె గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన 41రోజులు సందర్భంగా మారేమ్మ ఆలయంలో చివరి కార్తీకమాసం సోమవారం సందర్భంగా అర్చకులు అనిల్ స్వామి అమ్మ వారికి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి అనిల్ స్వామి భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ భజన బృందంతో భజన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ఆర్ టి సి విశ్రాంతి ఉద్యోగి రవీంద్ర నాథ్ రెడ్డి, వెంకరత్నమ్మ, వెంకటేష్, నారాయణమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తాహసిల్దార్ కేంద్రం వద్ద నిరసన

**తుంగతుర్తి,నవంబర్ 17,మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాకు చెందిన విజయలక్ష్మి సంఘ బంధ అధ్యక్షురాలు భానోత్ నవిత వారి సంఘ బంధ సభ్యులతో తుంగతుర్తి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా నిర్వహించారు గత 20 రోజుల నుండి మా గ్రామానికి చెందిన రైతులంతా మా మహిళా సంఘం గత మూడు సంవత్సరాల నుండి నడిపియడం జరుగుతుంది . కావున ఈసారి మాకు 12 సంఘాల తీర్మానం చేసిన లెటర్ ఏపిఎం కు అందజేశాము ఆయన మీకే ఇస్తాను అని 12 సంఘాలతో తీర్మానం చేసిన లెటర్ ను తీసుకొని మా గ్రామానికి చెందిన నాలుగు మహిళా సంఘాల సభ్యులకు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇవ్వడం జరిగింది అయితే ఈ గ్రామంలో మేము 30 సంవత్సరాల నుండి మహిళా సంఘాన్ని నడిపిస్తున్నాము గత మూడు సంవత్సరాల నుండి ప్రతి కారుకు 50 నుండి 60 లారీలు పంపిస్తున్నాము ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ మా సంఘ సభ్యులకు మేమే రైతులతో ఇబ్బందులు పడుతూ పోయిన యాసంగి నడిపించుకున్నాము .ఈ కార్యక్రమంలో పలువురు మహిళ సమైక్య సంఘ సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా కళలను రక్షించుకోవాలి

**మిర్యాలగూడ,నవంబర్ 17,మన సాక్షి:**



ప్రజా కళలను రక్షించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మిర్యాలగూడ డివిజన్ మహాసభ నిర్వహించారు. అంతకు ముందు పిఎన్ఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళారూపాలు అంతరించిపోతున్నాయని వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కళాకారులను ఆదుకోవాలని కోరారు. కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న పెన్షన్ వెంటనే విడుదల చేయాలని గుర్తింపు కార్డులు ఇచ్చి బస్సు పాసులు అందించాలని కోరారు. ప్రజల్లో జరుగుతున్న దోపిడిని అరికట్టేందుకు కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్య తీసుకురావాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలు డిసెంబర్ 6, 7 తేదీలలో మడుగులు పల్లి లో నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజానాట్యమండలి బలోపేతం కోసం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 15 మందితో నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పల్ల ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేమిడాల పరుశురాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పుట్టల సైదులు, నాయకులు కుమ్మరి సైదులు, రమణ, అక్కినేపల్లి సైదులు, ఊర్మిళ, భూపతి శైలజ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడమే ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నాగార్జునసాగర్, నవంబర్,17, మన సాక్షి :



రాష్ట్రంలోని మత్స్య కారుల కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్జున సాగర్ రిజర్వాయర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రిజర్వాయర్ లో 10 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ సాగర్ రిజర్వాయర్లో మొత్తం చేప పిల్లలు27లక్షలు అందులో రోహు13 లక్షల50 వేలు,కట్ల10 లక్షల80 వేలు,మిరగల రెండు లక్షల 70 వేలు ఉన్నాయని మొదటి విడతగా 10 లక్షల చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో 207 ట్యాంక్ లో మొత్తం 113కోట్ల చేపపిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు.గంగ పుత్రులకు మేలు జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారుల కృషితో గంగపుత్రుల జీవితాలలో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, మత్స్యకారులకు మత్స్య సంపదను పెంచి ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్రప్రభుత్వం ముందు వరుసలో ఉందని దానికి నిదర్శనమే మొన్న జరిగిన జూబ్లిహిల్స్ ఎన్నికలలో వారి మద్దతు అందించారని ఎన్ని కష్టాలొచ్చిన ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని ప్రజల మద్దతు ఎల్లపుడు మాపై అలాగే ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు,ఓబిసి నాయకులు జంగన్న,జిల్లా మత్స్యశాఖ సూపరిడెంట్ శ్రీను,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ,కిషోర్, రఘురామ్,మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు, ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్,మాజీ అధ్యక్షులు కోడా అప్పారావు,కమిటీ నెంబర్ లు,సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య ఆరోగ్య శిబిరం

చింతపల్లి, నవంబర్ 17,మన సాక్షి:



మొబైల్ ఏఐ ఎక్స్ రే స్క్రీనింగ్ ద్వారా టీబీ లాంటి వైద్యఆరోగ్య పరీక్షలు పోలీస్ సిబ్బం తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలోసోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని పీహెచ్ లో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని చింతపల్లి ఎసై రామ్మూర్తి ప్రారంభించారు.ప్రతి ఒక్క రు ఆరోగ్యం గా ఉండి టీబీ రైత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ముఖ్యం గా పోలీస్ సిబ్బందివృత్తి పరమైన ఆరోగ్య సమస్యల ను ఎదురు కుంటూ ఆరోగ్యన్ని నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త లు తీసుకొవా లన్నారు.బీపీ షుగర్ ఉంటే టీబీ పరిక్ష లు చేయించి కోవాలన్నరు. ఈ సందర్భంగా చింతపల్లి, నాంపల్లి పోలీస్ సిబ్బంది కి వై ద్య పరిక్ష లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి ఎసై. రామూర్తి,నాంపల్లి సై. కి. లింగా రెడ్డి,పీహెచ్ డా. శ్రీదే వి,జిల్లా టీబీ కో ఆర్డినేటర్ మోతుకూరు. శ్రీనివాస్,సూపర్ వైజర్ లు వై మల్లికార్జున్,ఎ. వసంత్,టీబీ నోడల్ సర్జెన్ జనార్దన్,ల. లగ్గోని యాదయ్య, సైదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణ..కార్తీక సోమవారం భక్తజనంతో కిటకిట

గుర్రంపోడు, నవంబర్ 17,మన సాక్షి:



గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంలో శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఈ రోజు శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది కావడంతో, భక్తులు తెల్లవారుజామునే పుణ్యనదులు, చెరువులలో స్నానాలు ఆచరించి, తడిబట్టలతో ఆలయాలకు చేరుకున్నారు.శివాలయాల్లో ప్రత్యేకంగా అలంకరించిన శివలింగాలకు భక్తులు పాలాభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించి, తమ భక్తిని చాటుకున్నారు. సాయంత్రం సమయంలో ఆలయాలు దీపాల వెలుగులతో కళకళలాడాయి. మహిళలు ప్రమిదలలో దీపాలు వెలిగించి, శివుడిని స్మరిస్తూ "ఓం నమశ్శివాయ" అనే పంచాక్షరీ మంత్రాన్ని జపించారు. సామూహికంగా జరిగిన ఈ దీపారాధన కార్యక్రమాలలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.ఈ పవిత్రమైన రోజున శివుడిని ప్రార్థించడం ద్వారా ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శివనామ స్మరణతో ఆలయాల ప్రాంగణాలు ప్రతిధ్వనించాయి. ఆలయ పూజారి కొప్పోజు నాగరాజు భక్తులను దీవించారు.

## కలెక్టరేట్ ఎదుట కిసాన్ మోర్చా నిరసన దీక్ష

నల్లగొండ, నవంబర్ 17,మన సాక్షి:



ఫసల్ భీమాను అమలు చేయాలనీ, ధాన్యం కొనుగోలు వెంటనే పూర్తిగా చేయాలనీ, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా డబ్బులు చెల్లించాలని, బోనస్ డబ్బులు చెల్లించాలని,పంట నష్ట పరిహారం చెల్లించాలని, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ లు డిమాండ్ చేశారు.రైతన్న కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 26 గంటల నిరసన దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పకీరు మోహన్ రెడ్డి ,బిజెపి నల్గొండ పట్టణ 2వ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం , బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,యువ మోర్చా జిల్లా నాయకులు శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

అనంతగిరి,నవంబర్ 17,మన సాక్షి:



కాంటినెంట్ ఉద్యోగులకు గత 9 నెలలుగా జీతాలు అందక పోవడంతో ఉద్యోగుల బతుకులు ఆగమవుతున్నావని ఉద్యోగులు పేర్కొంటున్నారు. గడచిన 9 నెలల నుంచి వేతనాలు రాక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలిచాలని జీతాలతో ఉ ద్యోగ భాధ్యతలతో సతమతమవుతూ బతుకు ఈడుస్తున్న కాంటినెంట్ ఉద్యోగులకు చెల్లించే జీతాలు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్ర కాంటినెంట్ వర్కర్ల సంఘం కార్యదర్శి రాయవరపు సువర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగుల కుటుంబ పోషణతో పాటు ఇంటి అద్దెలు, ఇతరత్ర ఖర్చులకు డబ్బులు లేక పస్తులుండే పరిస్థితులు వచ్చాయని, పిల్లలు స్కూల్ ఫీజులు చెల్లించక పోవడంతో పిల్లలు స్కూళ్ళకు దూరమయ్యే దారుణ పరిస్థితులు దాపురించాయని అవేదన వ్యక్తం చేసారు.

## పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ తోనే సాధ్యం

శంకర్‌పల్లి: నవంబర్ 17: (మన సాక్షి):



శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ లక్ష్మీ వారికి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని సోమవారం చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ప్రారంభించి వారికి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని, అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, జాతీయ నాయకులు అనంత రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, శంకర్, బద్దం కృష్ణారెడ్డి, శ్రీనాథ్, సమీ, శివ, ప్రశాంత్ రెడ్డి, ఈశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం పట్టివేత

నారాయణపేట టౌన్, నంబర్ 17 మనసాక్షి :-



నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ కూడలి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. వల్లంపల్లి నుండి జాజాపూర్ గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దామరగిద్ద మండలం ఉలిగుండం గ్రామానికి చెందినడ్రైవర్ చిట్టిమోల్ల రమేష్ కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లుఎస్ఐ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కేతేపల్లి,నవంబర్ 17,మన సాక్షి:

కేతేపల్లి మండలంలో నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.మండలంలోని ఇనుపాముల గ్రామంలో మైనార్టీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న మసీదు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తుంగతుర్తి గ్రామానికి చెందిన బాల్యం సంపత్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రు.1,25,000 ల కాపీని సంపత్ కుటుంబ సభ్యులకు అందజేశారు.కొర్లపాడు గ్రామానికి చెందిన అనుముల రమేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని మృహదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ గా ఎన్నికైన వార్డు ఆఫీసర్.



నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-

నారాయణపేట పురపాలక సంఘంలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న వేణు ఇటీవల వెలువడిన గ్రూప్ టు పరీక్షలలో వెలువడిన పరీక్షలలో డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికయ్యారు. డిప్యూటీ తహాశీల్దారుగా ఎంపికైన సందర్భంగా వార్డు ఆఫీసర్ వేణును సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ గోలకొండ నరసయ్య, సిబ్బంది వేణును ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మేనేజర్ అజీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ:1,50 కోట్ల స్వాహా చేసిన బుక్ కీపర్ పై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు మహిళల నిరసన

నల్లగొండ, నవంబర్ 17, మన సాక్షి:



కేశరాజు పల్లి, మూడవ వార్డు పాత పల్లి గ్రామా%స్ర%నికి చెందిన బుక్ కీపర్ లింగంపల్లి వాహిని, ఆర్ పి, గా గత కొన్ని సంవత్సరాలు నుండి పనిచేస్తూ మహిళా సంఘాలకు సంబంధించిన 12 సంఘాల పేరుమీద డ్వాక్రా రుణాలు ఇప్పించడం జరిగింది. అట్టి సమయంలో ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు,సంబంధించిన అన్ని డాక్యుమెంట్ తీసుకొని తన వద్ద ఉంచుకున్న ఆర్ పి. ఐసిఐసి బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి 1.50 కోట్ల రూపాయల స్వాహా చేసిన విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహిళా సంఘాల మహిళలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అయిన మహేష్, కృష్ణ అనే వారు డాక్యుమెంట్స్ తో సంతకం ఫోర్జరీ చేసిన విషయమై బ్యాంకు మేనేజర్ ను సంప్రదించగా ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయారని బ్యాంక్ అధికారులు అంటున్నారని కావున జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కూలి పని చేసుకుని జీవనం సాగించే మాకు, వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ,ఎల్లమ్మ, అండా లు, కోటమ్మ,సరోజ,సోమమ్మ, ఇతర మహిళలు, పాల్గొన్నారు.

## ఏబిఏపి ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

సూర్యాపేట,నవంబర్ 17,మన సాక్షి:



శబరిమలలో మండల దీక్ష పూజలు ప్రారంభించిన సందర్భంగా, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ, ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ పిలుపు మేరకు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏ బి ఏ పి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వామి మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయస్థాయిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నవంబర్ 16వ తేదీ నుండి జనవరి 18 వరకు ధర్మ ప్రచార సభ ద్వారా శబరిమలకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ ఓ సుంకాని శ్రీనివాస్, సభ్యులు, సిద్దప్ప, మాలి లింగారెడ్డి, తుడి మధు, దూలం నగేష్, గుండేటి లక్ష్మణ్, కైరంకొండ రమేష్, జీవన్, మధుకర్ రెడ్డి, చల్ల నరేందర్, విక్రమ్, రాచకొండ కృష్ణ, ఏ రాంబాబు, సందీప్ ఎం బి వీడియో రావు, వజ్రాల శ్రీనివాస్ చారి సన్నీళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వెల్దండ నవంబర్ 17 మన సాక్షి:



వెల్దండ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం ఐమాక్స్ లైట్లు ప్రారంభించి, కొండకత్వ చెరువులో చేప పిల్లలను వదిలారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్,డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఎర్ర శీను ముదిరాజ్, కేశమల్ల కృష్ణ,మట్ట భరత్ గౌడ్ , అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నవంబర్17మనసాక్షి :-**



నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లాలో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.టేక్మాల్ మండలంలోని సోమవారం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద...సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా అన్ని గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను మండల స్థాయి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు.2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని,944 గోడలు పూర్తి చేశారని,673 స్లాబుల స్థాయిలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందన్నారు.నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండలంలో భారీ దొంగతనం.



**బీర్కూర్ (మన సాక్షి) నవంబర్17.**

కమారెడ్డి జిల్లా బిర్కూరు గ్రామంలో దుండగులు భారీ దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన గండ్ల సంజీవ్ కుమార్ ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు, ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. రూ. 2 లక్షల నగదు, అలాగే బంగారు ఆభరణాలు తదితరంగా విలువ కలిపి మొత్తం రూ. 8 లక్షల ఎత్తుకెళ్లినట్లు సంజీవ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న బిర్కూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలనలు చేపట్టారు. గ్రామస్తుల్లో అయితే ఈ ఘటన భయాందోళనలు రేపింది. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# ఇక్రీసాట్ పల్స్ మ్యాజిక్ కార్యక్రమం



**కొడంగల్ నవంబర్ 17 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం , కొడంగల్ మండలం పరిధిలోగల పెద్ద నందిగామ లో రైతులు పోలియర్ స్ప్రే కీటకనాసాక పరిష్కారాలతో శక్తివంతం చేయడం సుస్థిర వ్యవసాయనికి తన కట్టుబాటులలో భాగంగా ఇక్రిసాట్ ఈ సంవత్సరం ఎస్ బి ఐ ఫౌండేషన్ మద్దతుతో క్రాప్ స్మార్ట్ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సైంటిస్ట్ డాక్టర్ జబ్బా జగదీష్, రమణ గౌడ్ ఇక్రిసాట్ సైన్ స్ట్రీట్ డాక్టర్, జబ్బా జగదీష్, డాక్టర్ రమణ గౌడ , ఐ క్రి షార్ట్ బృందం, రాజు, రాజేంద్రప్రసాద్, గోపాల్, మనోహర్, వ్యవసాయ అధికారి శ్రీలత, వ్యవసాయ సహాయ విస్తరణ అధికారి అశ్విని, సీతారాం నాయక్, మడిగే శ్రీనివాస్ , సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు రైతులు, ప్రాజెక్టుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం




**ఆమనగల్లు నవంబర్ 17 మనసాక్షి:**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆమనగల్లు విజన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంతం అయ్యింది.ఈ శిబిరంలో కంటి వైద్యులు లయన్ ఎం చంద్రశేఖర్ 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 16 మందిని ఐఓఎల్ కంటి ఆపరేషన్ కు గాను రాంరెడ్డి లయన్ ఐ ఆసుపత్రి కి తరలించి నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి యాదయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ,జిల్లా చైర్మన్ బి యాదయ్య,క్లబ్ సభ్యులు కొరివి వెంకటయ్య,కర్నాటి కొండల్ రెడ్డి,లు పాల్గొన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే మర్రి సమావేశం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 17 మన సాక్షి**



మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మణ్, డిఈ లౌక్య, ఎస్ ఎన్ డి పి విభాగ ఆదికారులు ఈఈ మాధవి, డిఈ సందీప్ లతో సమీక్ష సమావేశంను నిర్వహించి, చర్చించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సఫిల్గూడ చెరువు నుండి సూర్య నగర్ కాలనీ వరకు ఉన్న బాక్స్ డ్రైను శిథిలావస్థ చేరుకున్నది. ఇది 25 ఏళ్ల పురాతన మైనది కావున ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్న%శీ%దున, తక్షణమే సర్వే చేసి కొత్త బాక్స్ ప్రతిపాదనలకు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**కరీంనగర్ నవంబర్ 17, మనసాక్షి:**



కరీంనగర్ రేకుర్తి 19వ డివిజన్ లోని సింహాద్రి కాలనీలోని సర్వే నెం. 194లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కాలనీ వాసులు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పక్కనే ఉన్న 164 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అన్యాక్రంతం అవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సుమారు 300 ఇందిరమ్మ ఇండ్లలో 18 సంవత్సరాలనుండి తాము నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల వెనుకాల నుండి 15 ఫీట్ల దారి వదిలేయకుండా ఓ వ్యక్తి కింద పవనిచేసే అనుచరుడు ఆ భూమి తమ దొరది అంటూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నాడని, అందులో నుంచి మట్టి తీస్తూ అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టిఏ బోర్డు సభ్యుడు

**నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లాఆర్టిఏ బోర్డు సభ్యుడు పోషల్ రాజేష్ ఎస్పీ డాక్టర్ వినీత్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, రోడ్డు రవాణా భద్రత కార్యక్రమంలో పాల్గొంటూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పై కూడా ఉన్నదని ఆర్టిఏ బోర్డు సభ్యుడుకు ఎస్పీ సూచించారు. సంబంధిత అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరుకావాలని చెప్పారు. డిసెంబర్ ఒకటి నుండి రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీఏ మెంబర్ పోష ల్ రాజేష్ ఎస్పీ కు తెలిపారు.

# పత్తి కొనుగోలు పై ఆంక్షలు ఎత్తివేయాలి

**వెల్దండ నవంబర్ 17 మన సాక్షి**



పత్తి రైతులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ అడ్వకేట్ ఆధ్వర్యంలో వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు నీరటి మహేష్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ పత్తి రైతులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు హరిగోశ పెడుతున్నాయని విమర్శించారు. రైతులకు యూరియా సరఫరా చేసే సమయంలో కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకొని రైతులకు యూరియా సరిగ్గా ఇవ్వలేదని మండిపడ్డారు. అకాల వర్షాలకు పత్తి తడిస్తే దానికి రైతులు ఏం చేయాలని నీలదీశారు. గత సంవత్సరం సీసీఐ ద్వారా పత్తి ఒక ఎకరానికి 12 క్వింటాళ్లు కొన్న ప్రభుత్వాలు నేడు 07 క్వింటాలే ఎందుకు కొంటున్నాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, మాజీ ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, అసెంబ్లీ కమిటీ నాయకులు నాగరాజు, మధు ,నీరటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా

**నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-**



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21న నిర్వహించనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకల పోస్టర్ ను సోమవారం జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు విడుదల చేశారు. పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా– ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండామొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం 2014 నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించిందనీ ముదిరాజ్ నాయకులు తెలిపారు.ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం ముదిరాజ్ సంఘం అని అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహా సభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకింది అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎవరి గ్రామంలో వారు ప్రతి గ్రామంలో ఈనెల 21న ఉదయం ముదిరాజ్ జెండా ఎగురవేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బి.వెంకటయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కుమార్, జిల్లా ఆర్.టి.ఎ.మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షుడు ఎం.రాము, కాకర్ల భీమయ్య ,సంజీవ్ ప్రకాష్, పళ్ళ వెంకట్రాములు, గొడుగు లక్ష్మణ్,సిరి, పాండు, ఓబణ్ణ , గబ్బర్ రాజు,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విక్రయానికి పత్తినీ తీసుకురావద్దు

**నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-**

రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ జిన్నింగ్ మిల్లుల యజమానులు సోమవారం సోమవారం నుండి చేస్తున్న నిరవధిక బంద్ కారణంగా నేడు మంగళవారం కూడా యధావిధిగా బంద్ ను కొనసాగుతున్న నేపథ్యంలో వారితో చర్చలు ముగిసేవరకు రైతులు ఎవ్వరు కూడా సీసీఐ జిన్నింగ్ మిల్స్ కు పత్తిని విక్రయానికి తీసుకు రావొద్దని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయాన్ని గమనించి రైతుసోదరులు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీనియర్ సిటిజన్ యాక్ట్ పై విస్తృత ప్రచారం చేయాలి

**నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-**



సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై అధికారులు క్షేత్రస్థాయిలో సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనీ ప్రజావాణి హాల్ లో అధికారులకు సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజనులకు కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై గ్రామ స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధులను పట్టించుకోకుండా, నిర్లక్ష్యం చేస్తే ఆర్డీఓ కు ఫిర్యాదు చేయవచ్చని, అలా ఫిర్యాదు చేసిన మూడు నెలల్లో ఆయా వృద్ధులకు న్యాయం జరుగుతుందని వారు భరోసా ఇచ్చారు. దూర ప్రాంతాలకు చెందిన వృద్ధులు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేదని ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమస్యలను చెప్పినా వారి ఫిర్యాదు ను పరిగణ లోకి తీసుకుంటారన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఒకవేళ తల్లిదండ్రి ఆస్తి గానీ, భూమి గాని అనుభవిస్తుంటె వారి ఆస్తి.భూమి హక్కులను రద్దు చేసి తిరిగి వృద్ధులైన తల్లిదండ్రుల పేరిట మళ్ళీ రిజిస్ట్రేషన్ చేయించే అధికారం కలెక్టర్ కు ఉంటుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై మారుమూల ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

**టేక్మాల్ నవంబర్17మనసాక్షి:-**



టేక్మాల్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో సోమవారం ఘనంగా సామూహిక సత్య నారాయణ వ్రతాన్ని పూజారి నూతి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ఆవరణలో సాంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతో హాజరయ్యారు. సత్యనారాయణ వ్రతంలో భాగంగా గణపతి పూజ, కలశస్థాపన, వ్రత కథా ప్రవచనం, భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన నాగులపల్లి వంశస్తుల ఆధ్వర్యంలో జరిపించారు. ఈ వ్రతంలో సుమారు 30 మంది దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నాగులపల్లి మమత,నారాయణగౌడ్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసి, వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**కొల్చారం, నవంబర్ 17,మన సాక్షి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా తీర్చిదిద్దాలని ఐసిడిఎస్ మెదక్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణమ్మ అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ శ్రీనివాసాచారి హాజరై మాట్లాడుతూ విద్యతో ఎంతో ఉన్నతంగా రాణించవచ్చని తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపీ ఓ కృష్ణవేణి, ఎంఈఓ సత్యనారాయణ రాజు, ఏపీఎం లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ గంగాధర్, విజన్ ఎన్జీవో కోఆర్డినేటర్ రాజు, శైలజ, అంగన్వాడి, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు పటిష్ట కార్యాచరణ

పెద్దపల్లి, ధర్మారం,నవంబర్-17: మన సాక్షి,



ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు, సిద్ధం చేయాలని అన్నారు . ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి కూలీలను తరలించవద్దు

నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-



నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. దామరగిద్ద మండలం కాన్ కుర్తి నుండి నారాయణపేట మీదుగా ఉట్కూరులో పత్తి తీయడానికి కూలీలను పరిమితికి మించి పెద్ద సంఖ్యలో తీసుకువెళ్తున్న మూడు వాహనాలను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గూడ్స్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అనుకోకుండా వాహనాలు ప్రమాదానికి గురైతే పోయేది మీ ప్రాణాలేనని ఇది మీ ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా వారి ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని మళ్లీ ఇలాంటి కేసులు పునరావృత్తం అయితే వాహనాలను సీజ్ చేసి ఆర్టిఓ కు అప్పగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 గాయత్రి, ఏఎస్ఐ అంజిలయ్య, పిసి లు సంతోష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ఖమ్మం, నవంబర్, 17.మన సాక్షి:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందులు ధ్వంసం చేసిన వరి



మందమర్రి రూరల్17నవంబర్ మనసాక్షి

మందమర్రి మండల పరిధిలోని సారంగపల్లి శివారులోని 336/1 సర్వే నంబర్ లోని చిందంభాస్కర్అనే వ్యవసాయ రైతు రెండు ఎకరాల పొలాన్ని శనివారం అడవి పందులు ధ్వంసం చేశాయని సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియపరచడం జరిగిందని అన్నారు. ధ్వంసం అయిన పంటను సోమవారం రోజు చెన్నూర్ వ్యవసాయ విస్తరణ అధికారి భాను ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి విస్తరణ అధికారి కనకరాజులు ధ్వంసమైన వరి పొలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టం జరిగిన వివరాలను అలాగే అటవీ శాఖ అధికారులకు తెలియపరచి వారి ద్వారా పంచనామా రిపోర్ట్ తీసుకొని వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు

## సీఎం రిలీఫ్ పేదలకు దోహదపడుతుంది



శివంపేట నవంబర్ 17 మన సాక్షి

పేదలకు ఎంతగానో సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు దోహదపడుతున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిలి సునీత లక్ష్మారెడ్డి అన్నారు శివంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన సిలివేరు సాయికిరణ్ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 46వేల రూపాయల చెక్కును బాధితులకు అందజేశారు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయకు. మాజీ ఎంపీ ఉపాధ్యక్షులు సిలువేరు ఆంజనేయులు. జిల్లా కార్యదర్శి సిలువేరు వీరేశం నాయకులు పోతారం హరీష్ తదితరులు ఉన్నారు

## ప్రజావాణికి 22 ఫిర్యాదులు

నారాయణపేట టౌన్, నవంబర్ 17 మనసాక్షి :-



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. , ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ కళాశాలపై చర్యలు తీసుకోండి

జగిత్యాల, నవంబర్ 17(మన సాక్షి):



అకాడమీ ఫీజ్ చెల్లించనిదే పరీక్ష ఫీజ్ తీసుకోమంటూ ఆల్ఫోర్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను వేధిస్తున్న ఆ కళాశాల పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి బాగోజీ ముఖేష్ కన్నా జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ఆల్ఫోర్స్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అలాగే పూర్తి విచారణ కై కమిటీని నియమించాలని, ఇదే విషయం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ముఖేష్ కన్నా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సేవాదల్ సభ్యులు రమణ, కిషోర్, పార్థు, రాహుల్, అరుణ్ తోపాటు పలువురు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జగిత్యాల, నవంబర్17,(మన సాక్షి):



బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, విద్యార్థి దశలో పిల్లలు చదువు పైనే దృష్టి సారించాలని మాదక ద్రవ్యాలకు బానిస కారాదనీ చైల్డ్ లైన్ కేసు వర్కర్ రజిత అన్నారు. సోమవారం దరూర్ క్యాంప్ లోని జడ్పి హైస్కూల్ లో మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, ఐసీడీస్ సూపర్వైజర్ స్వరూప రాణి, సహాయ ఎన్. జీ. వో నుండి లహరి, అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా వర్కర్ అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, పవన్, షకీల్, ప్రభాకర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## శివంపేట్ మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా చంద్రపాల్



శివంపేట నవంబర్ 17 మన సాక్షి

మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో చర్చిలో శివంపేట మండల పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కృప చంద్రపాల్ నవపేట్. ఉపాధ్యక్షులుగా లాజర్. ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్ ఓబా రోజు ఉసిరిక పల్లి. కార్యదర్శిగా ఆనంద్ గుండ్లపల్లి కోశాధికారిగా సత్యం కొంతనపల్లి. కార్యవర్గ సభ్యులుగా సీవంపేటకు చెందిన యేసయ్య కొత్తపేట కు చెందిన జె కార్యా. అల్లిపూర్ కు చెందిన జోన తాను. ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు బి తియోతి. ఫిలిప్స్ శిరోమణి. పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

జగిత్యాల,నవంబర్17,(మన సాక్షి)



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు మరియు ఆర్డీఓల తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చొరవ

జగిత్యాల, నవంబర్17,(మన సాక్షి)




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగాహ్చిస్పిహ్అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.రంగాపూర్ %-% భీమరం రహదారిపై ఫ్లడ్ కాలువ సమీపంలోని కర్వ్ పాయింట్లో దట్టంగా పెరిగిన పొదలు, మొక్కలు కారణంగా డ్రైవర్లకు విజిబిలిటీ తగ్గి ప్రమాదాలకు అవకాశం ఉన్నట్లు గుర్తించారు. ప్రత్యేకంగా కాలువ వద్ద ఉన్న కర్వ్ పాయింట్ అత్యంత ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉండడంతో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి స్వయంగా అక్కడి బుషెస్ మరియు పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే పనులను పర్యవేక్షించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## ఆర్థిక సహాయం

శివంపేట నవంబర్ 17 మన సాక్షి

శివంపేట మండలంలోని గోమారం గ్రామానికి చెందిన సహకార సంఘం కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న రాములు కూతురు వివాహానికి సంఘం తరపున మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా తన సొంత డబ్బులు 5000 రూపాయలు కూడా వారి కూతురు వివాహానికి అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘము ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ హరికృష్ణ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్. ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి సహకార సంఘం డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రులకు ఘన స్వాగతం



మన సాక్షి, నవంబర్17, మిర్యాలగూడ :

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సోమవారం మంత్రులు సూటిగాలి పర్యటన చేశారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిర్యాలగూడలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ ఇలక త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మిర్యాలగూడకు విచ్చేసిన మంత్రులకు పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. మిర్యాలగూడ పట్టణం చేరుకున్న వారికి వాహనాలు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పిసిసి నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పిసిసి కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మహబూబ్ అలీ, శాగ జలంధర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, గుండు నరేందర్ గౌడ్, వెంకన్న, బంటు లక్ష్మీనారాయణ, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రెడ్డి, శేఖర్ రెడ్డి, మొల్లాల అమృత రెడ్డి, రునాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

హైదరాబాద్: తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ
భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది.
ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి-12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది.
అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1-2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరఫున సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది. ప్లాట్‌ఫామ్‌ల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించేందుకు రియల్-టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ అందుబాటులోకి తేనున్నారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, ఉబర్, ఓలా వంటి ప్లాట్ ఫామ్‌లు, కార్మికుల మధ్య తలెత్తే వివాదాలను ఇన్‌టైంలో పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముసాయిదాలో పొందుపరిచింది. ఇందులో భాగంగా గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు. 100 మందికి పైగా కార్మికులు ఉండే ప్రతి పెద్ద ఎ÷-లాట్‌ఫామ్‌లో 'అంతర్గత వివాద పరిష్కార కమిటీ'ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ కమిటీల ద్వారా పరిష్కారం లభించకపోతే, పైస్థాయిలో అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇందుకోసం బిల్లులో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు. కార్మికులు
లేదా ఎ÷-లాట్‌ఫామ్‌లు గ్రీవెన్స్ అధికారులు ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తిచెందకపోతే వారు అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ అథారిటీ స్వతంత్రంగా విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకోనుంది. తద్వారా కార్మికులకు న్యాయపరమైన భరోసా దక్కుతుంది. చట్టం అమల్లోకి వస్తే ఆయా ప్లాట్‌ఫామ్‌లు ఇకపై ఉద్యోగులను అకారణంగా తొలగించలేవు.

# మిర్యాలగూడ సమగ్రాభివృద్ధి

## మంత్రులు సుడిగాలి పర్యటన.. రూ.171 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..!

**మిర్యాలగూడ, మన సాక్షి :**





మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు . శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 15 కోట్ల రూపాయల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన రోడ్డు , 16 కోట్ల రూపాయల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు ,మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులను,15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని , అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టు లో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు .రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, సమాజంలో అన్ని వర్గాల



మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని ,ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని, సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకెళ్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మెయిన్ కెనాల్ లైనింగ్ కి 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక



నియోజకవర్గంలోని దుబ్బ తండ, శాంతినగర్, రావులపెంట చెక్ డాంల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలను, ఫీడర్ చానల్ల నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న 5 లిఫ్ట్ ఇరిగేషన్లను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్- విజయవాడ రహదారిని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్- చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్నీ పురగతిలో ఉన్నాయని ,నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.

# దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

న్యూఢిల్లీ: ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని
పునరుద్ఘాటించారు. 2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్ఐఏ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలువురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ కారు పేలుడుకు సంబంధించి సోమవారం మరో వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాని అలియాస్ డానిష్?ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ కారు బ్లాస్ట్ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో డానిష్‌కు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాంబ్ పేలుడు కోసం ఉమర్ నబీకి డానిష్ సాంకేతిక సహయం అందించాడని.. డ్రోన్ల ద్వారా ఉగ్రవాద దాడులకు సహకరించాడని అధికారులు వెల్లడించారు.

# గచ్చిబౌలిలో హైడ్రా కూల్చివేతలు

**శేరిలింగంపల్లి 17 నవంబర్ మన సాక్షి**



హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. అయితే ఈసారి వీకెండ్ లో కాకుండా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టడం గమనార్హం. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలపై పలువురు బాధితులు హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గత మంగళవారం సంధ్యా శ్రీధర్ రావు పై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్ గా పరిగణించింది.మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లేఔట్‌లో 162 వరకు ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు తనవే అనే ఉద్దేశ్యంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. హైడ్రా అందుకే ఆక్రమణలను తొలగించిందని పేర్కొంది. లే ఔట్‌లో సరిహద్దులన్నీ చెరిపేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారని సంధ్యా శ్రీధర్‌రావుపై ఫిర్యాదు చేశారు. ఎక్కువ ప్లాట్లు కొని.. తమను భయపెట్టి మిగతావి కూడా సొంతం చేసుకోవాలని సంధ్యా శ్రీధరరావు ప్రయత్నించారని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షేడ్స్ కట్టడాలను తొలగించారు హైడ్రా సిబ్బంది.

# సైబర్ నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులపై అప్రమత్తం

## డిజిటల్ అరెస్ట్‌లను నివారించేందుకు చైతన్యం

## ప్రజల్లోకి విస్తృతంగా సైబర్ సురక్ష స్లోగన్

## విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు

విజయవాడ: సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నేరాలను నివారించేందుకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని ఆయన సోమవారం విజయవాడలో ప్రకటించారు. పోలీసుల పరంగా తీసుకునే చర్యల వల్ల నేరగాళ్లు తప్పించుకో కూడదని పేర్కొన్నారు. జీరో టోలరెన్స్ టూ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చంద్రబాబు చెబుతుంటారని.. ఎటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అరెస్టులు జరగకూడదని పేర్కొన్నారు. నెల రోజుల పాటుసైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. దానిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 226 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 226 టీంలు, బ్యాంకు ఉద్యోగులతో కలిసి.. ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తామన్నారు. ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించామని.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చే విధంగా సైబర్ సురక్షా పేరుతో నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్స్, బైక్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చోరీ
చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహా చోరీలను అరికడుతున్నామని తెలిపారు. తాము తీసుకున్న చర్యల వల్ల నలభై శాతం నేరాలు తగ్గాయని వివరించారు. ఎప్పుడూ లేని విధంగా 80 శాతం రికవరీతో విజయవాడ పోలీసులు ముందున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను గత ఏడాది కంటే ఈ ఏడాది 92 మందికి తగ్గించగలిగామన్నారు. వీటిపై సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ చురుగ్గా పని చేసేలా చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పది వేల సీసీ కెమెరాలు.. డాష్ బోర్డులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సైబర్ క్రైమ్ నేడు పెను సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లితేనే.. ఈ తరహా నేరాలను నిరోధించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సైబర్ సిటిజన్ అమల్లోకి తీసుకు వచ్చామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని విజయవాడ నగర సీపీ రాజశేఖర్ బాబు ఆశా భావం వ్యక్తం చేశారు. ÷-యాంకర్స్‌తో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరగాళ్లు కరెంట్ అకౌంట్లు ఏర్పాటు చేసి.. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. సేవింగ్స్ నుంచి కరెంట్ అకౌంట్‌గా మార్చే ప్రతి ఖాతాను తప్పకుండా పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. ఈ సైబర్ నేరాలపై అవగాహన కోసం ఫామ్ ప్లేట్లు సైతం ముద్రించి.. వారితో చదివించడం ద్వారా అవగాహనకు తీసుకువస్తున్నామన్నారు. అక్కడక్కడా కొంతమంది బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంతో నేరాలు జరుగు తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు చాలా వరకు నిరోధించగలిగామని ఎన్టీఆర్ జిల్లా పోలీసులుగా తాము గర్వంగా చెబుతున్నామన్నారు. సైబర్ ఫ్రాస్టర్స్‌ను కచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నగర సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు. ఇన్వెస్టిమెంట్ మోసాలు కూడా బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు ఆసక్తికరంగా చేసే ప్రకటనలు నమ్మి రూ. లక్షల్లో నగదు పోగొట్టుకున్నారని వివరించారు. ఈ ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ నివారణ కోసం పెద్ద యుద్ధమే చేయాల్సి ఉంటుందన్నారు.
వీటిని నివారించేందుకు ఎలా ముందుకు సాగాలనే దానిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ప్రాపర్టీ క్రైం నిరోధించడంలో పై చేయి సాధించినా.

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేక అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.